క్లుప్తంగా

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మరికల్: మధ్యాహ్నభోజనానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీపీఐ నాయకులు రాము అన్నారు. శనివారం కార్మికులతో కలిసి ఆయన నిరసన వ్యక్తంచేశారు. 9నెలల నుంచి బిల్లులు రాకపోవడంతో నిర్వాహకులు అప్పులు చేసి విద్యార్థులకు భోజనం పెడుతున్న విషయం ప్రభుత్వానికి తెలియదంటూ ప్రశ్నించారు. వెంటనే పెండింగ్ బిల్లులు ఇవ్వకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో రాధా, అరుణ, తిరుపతమ్మ, లక్ష్మి, మణెమ్మ, వెంకటమ్మ, పాతిమబేగం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం



మాగనూర్: ఇటీవల వెల్లడైన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థిని రేణుక సీఈసీ గ్రూప్‌లో జిల్లా మొదటి ర్యాంక్ సాధించడంతో శనివారం ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. కొత్తపల్లికి చెందిన రేణుక జిల్లా టాపర్‌గా నిలవడం గర్వకారణమని కొనియాడారు. చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిగమించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బంగి లక్ష్మి, హెచ్‌ఎం దుబ్బన్న, ఎస్‌ఎంసీ చైర్మన్ సౌరప్ప తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రావణమాస ముగింపు ఉత్సవాలు

నారాయణపేట రూరల్: పట్టణంలోని దేవదాయశాఖ పరిధిలోని శ్రీబసవేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శ్రావణమాస ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త బుస్సయ్యస్వామి తెలిపారు. ఉదయం పవిత్ర గంగాజలంతో జల్దిబిందె కార్యక్రమం, అనంతరం ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం అష్టోత్తరనామావళి, పల్లకిసేవ ఉంటుందన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. వీరశైవ సమాజం సభ్యులు పెద్దసంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ విడుదల



కోస్గి: అఖిల భారత యాదవ మహాసభ స్థాపించి వందసంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎస్‌ఆర్ గార్డెన్‌లో అక్టోబర్ 8న నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను నాయకులు శనివారం విడుదల చేశారు. అన్ని మండలాలకు చెందిన యాదవులు పెద్దసంఖ్యలో హాజరై సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు బస్వరాజ్, నాయకులు యాదగిరి, శ్రీనివాస్, తిరుపతి, బాలప్ప, దత్తు, వెంకటేష్, వెంకటయ్య, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

దామరగిద్ద: పాత కేసును కొట్టేయించుకునేందుకు మాట్లాడుకుందామని నిమ్మించి ఉపసర్పంచ్ హుస్సేన్‌పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్, హన్మంతు, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి గోపాల్ అన్నారు. మహబూబ్‌నగర్ కోటకద్ర శివారులో పిడెంపల్లికి చెందిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారన్నారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

క్రీడాకారులకు అభినందన



నారాయణపేట రూరల్ : స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి పోటీలో చక్కటి ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయికి ఎంపికైన క్రీడాకారులను ఉపాధ్యాయులు అభినందించారు. మండలంలోని జాజాపూర్ జెడ్పీస్కూల్ విద్యార్థులు అండర్ 14, 17 బాలురు, బాలికల జట్లకు సంబంధించి నాలుగు విభాగాల్లో మూడు ప్రథమ, ఒకటి ద్వితీయ స్థానంలో నిలిచి తిరుగులేని జట్టుగా పేరు సంపాదించారు. అదేవిధంగా ఆయా జట్లలోని అర్చన, శివ, శ్రీకాంత్, వెంకటేశ్వరీలను శనివారం పాఠశాల హెచ్‌ఎం కనకప్ప, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

కోస్గి: మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలో టీబీఎన్ మిత్ర మండలి సభ్యులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకట్, నర్సింహులు, హన్మంతు, చైతన్య, వెంకట్‌రాములు, బుగ్గప్ప, యాదయ్య, నాగరాజు, వెంకటయ్య పాల్గొన్నారు.



అందరి భాగస్వామ్యం ఉండాలి

నారాయణపేట రూరల్ : విజ్ఞానాన్ని అందించి బంగారు భవిష్యత్ దారి చూపే పాఠశాలల్లో అందరి భాగస్వామ్యం ఉంటే ఆ పాఠశాల అభివృద్ధి చెందుతుందని హెచ్‌ఎం కనకప్ప అన్నారు. శనివారం మండలంలోని జాజాపూర్ జెడ్పీఉన్నత పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలను ప్రతిరోజూ బడికి పంపించి పరిశుభ్రమైన వాతావరణంలో వారిని ఉంచినప్పుడే వారికి చదువుపట్ల ఆసక్తి కలుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు వారికి బడికి పంపడమే కాక వారికి ఇచ్చిన హోంవర్క్ శ్రద్ధతో గమనించి ఇంటిదగ్గర పూర్తిచేయించే బాధ్యత తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా బాధ్యతగా ప్రవర్తించినప్పుడే విద్యార్థుల భవిష్యత్ బాగుంటుందని తెలిపారు. అంతకుముందు విద్యార్థుల వారిగా ప్రగతి నివేదిక చదివి వినిపించడంతో పాటు పిల్లల స్థాయి, లోటుపాట్లపై చర్చించారు. సమావేశంలో ఎస్‌ఎంసీ చైర్మెన్ బాలరాజు, టీచర్లు సత్యనారాయణ, భానుప్రకాష్, మాధవి, నిర్మల, సురేఖ, శశిరేఖ, పీఈటీ కృష్ణవేణి పాల్గొన్నారు.



నారాయణపేటలో మాట్లాడుతున్న హెచ్‌ఎం కనకప్ప



సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు



ధన్వాడలో..

ధన్వాడ: మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో డీఈఓ అబ్దుల్‌గని పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి ఫలితాలు వచ్చేలా తల్లితండ్రులు చూడాలని ఇంటివద్ద పిల్లలకు ఎక్కువగా టీవీ, ఫోన్లు చూడా నివ్వకుండా చుసుకోవాలన్నారు. ఉపాధ్యాయులతోపాటు తల్లితండ్రులు సహకరిస్తేనే విద్యార్థులు చదువులో మెరుగుపడి ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమేష్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

ఊట్కూరు: పాఠశాలలో విద్యా అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని హెచ్‌ఎం లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నిడుగుర్తిపాఠశాలలో తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈమేరకు పాఠశాలలో కొనసాగుతున్న మనఊరు–మనబడి పనులు, 45రోజులు అభ్యసన మిత్ర గురించి వివరించారు. ఇటీవల నిర్వహించిన మూల్యాంకన పరీక్షలలో విద్యార్థుల సామర్థ్యాల గురించి చర్చించారు. నూతనంగా విద్యార్థులకు అందిస్తున్న వర్క్‌షీట్స్ నిర్వహణ గురించి వివరించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేవిధంగా చొరవ తీసుకోవాలని కోరారు. ఎస్‌ఎంసీ చైర్మన్ నర్సింహులు, ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప పాల్గొన్నారు.

దివ్యాంగుల దరఖాస్తుల స్వీకరణ



దివ్యాంగుల నుంచి బస్‌పాస్ దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

మాగనూర్: మండల కేంద్రంలోని బస్టాండ్‌చౌరస్తాలో శనివారం నిర్వహించిన దివ్యాంగుల బస్‌పాస్ మేళా విజయవంతమైందని పాయింట్ కంట్రోలర్ ప్రభాకర్ అన్నారు. మండలాల్లోని ఆయా గ్రామాల దివ్యాంగులు బస్‌పాస్‌కోసం దరఖాస్తు చేసుకున్నారని, మొత్తం 51దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఈ బస్‌పాస్‌తో దివ్యాంగులు ఏడాదిపాటు ఆర్టీసీబస్‌లో 50శాతం రాయితీతో ఎక్కడినుంచి ఎక్కడైనా ప్రయాణం చేయొచ్చని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, విలేజ్ బస్ ఆఫీసర్ చాంద్‌పాషా, ఆంజనేయులు, పుంజనూర్ బాబు, పల్లెమారెప్ప, కృష్ణయ్య, భరత్‌కుమార్ పాల్గొన్నారు.

గోల్డ్‌మెడల్ సాధించిన కస్తూర్బా విద్యార్థులు



ధన్వాడ: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలో పాల్గొన్న స్థానిక కస్తూర్బాపాఠశాల విద్యార్థులు గోల్డ్‌మెడల్ సాధించారు. శనివారం వరంగల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్‌పోటీలలో అండర్17 విభాగంలో నాగలక్ష్మి, గీత, బాలమణి, గోల్డ్‌మెడల్ సాధించారు. శిరిష సిల్వర్ మెడల్ సాధించారు. అలాగే జడ్చర్ల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి శిరిష గోల్డ్ మెడల్ సాధించారు. ఈ మేరకు కోచ్ శ్రీనివాసులు, పీడీ నెల్సన్ కుమార్, పీఈటీ రవికుమార్ సంతోషం వ్యక్తం చేశారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ



ధన్వాడ: మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు వరంగల్ జిల్లాలో కొనసాగుతున్న రెజ్లింగ్ రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచారు. 52కేజీల విభాగంలో వర్షవర్ధన్, 48కేజీల విభాగంలో రన్వీర్, 60కేజీల విభాగంలో ఎం.వీరేష్ కాంస్యపథకం సాధించారు. పథకాలు సాధించడంపై ప్రిన్సిపల్ రాజారాం, వైస్ ప్రిన్సిపల్ సురేష్, నాగమణి, కోచ్ రామ్మోహన్ హర్షం వ్యక్తం చేశారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



పేటలో మాట్లాడుతున్న వెంకట్రామరెడ్డి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షురాలు శశికళ

నారాయణపేట: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి 14వ రోజుకు చేరుకుంది. సమ్మెలో పాల్గొన్న యూనియన్ గౌరవ అధ్యక్షుడు వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించే వరకు ఈ సమ్మెను విరమించభోమని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి నరహరి, సావిత్రిబాయి, విజయలక్ష్మి, వేణి, ఇందిరా, రాణి, శారద, సువర్ణ, హరిక పాల్గొన్నారు.

మద్దూరు: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న సమ్మె శనివారంతో 14వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ మాట్లాడుతూ.. శిశు సంక్షేమా శాఖమంత్రి సత్యవతి రాథోడ్ నుంచి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు సమ్మె విరమించేది లేదని అంగన్‌వాడీ డిమాండ్ చేశారు. తెలంగాణ ధనిక రాష్ట్రం అని చెప్పుకునే కేసీఆర్ అంగన్‌వాడీ విషయంలో వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. అలాగే పీఆర్‌సీపై మంత్రి స్పష్టమైన హామీ ఇవ్వడం లేదన్నారు. అంగన్‌వాడీలకు సర్వేలు, పోలింగ్‌బూత్ అధికారులుగా తదితర బాధ్యతలను అదనంగా చేయిస్తున్నారని గుర్తుచేశారు. సమ్మెలో అంగన్‌వాడీలు పుష్ప, ఉమాదేవి, సుగుణ, శ్రీవాణి, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలో ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శనివారానికి 14వ రోజుకు చేరింది. ఈ మేరకు వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు.. అంగన్‌వాడీ సిబ్బంది 14రోజులుగా రిలే నిరహారదీక్ష చేపట్టినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకురాలు అంజనారెడ్డి, నర్సింహ, మండల కన్వీనర్ గోవింద్‌రాజు, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీహరి, ఏఐటీయూసీ నర్సింహ, విజయలక్ష్మి, జమున, రాధిక, శ్రీలత, అంబిక, జయమ్మ, కవిత, లక్ష్మి, సుకన్య, సునీత, సురేఖ, మల్లమ్మ, లింగమ్మ, వెంకటమ్మ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

వెళ్లిరా... గణపయ్య

నారాయణపేట రూరల్: పట్టణంలోని శనివారం వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం కనుల పండువగా కొనసాగింది. గతఆరు రోజుల నుంచి పూజలందుకున్న గణనాథుడికి ప్రత్యేకంగా పూజలుచేసి గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ గణేష్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. అంతకు ముందు పట్టణంలోని గణనాథుడి వద్ద భక్తులకు అన్నదానం చేశారు. సరాఫ్ బజార్ శ్రీ పాండురంగస్వామి ఆలయం, మహంకాళివీధి శివాలయం, సత్యసాయి కాలనీలో ప్రత్యేక పూజలుచేసి భక్తులకు అన్నదానం చేశారు. గ్రామ ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మక్తల్: మక్తల్ పట్టణంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను శనివారం ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిమజ్జనం చేశారు. అలాగే మున్సిపాలిటీలో కొత్తగార్లపల్లిలో వినాయకుడికి బీకేఆర్ పౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను సన్మానం చేశారు. అంతకు ముందు లడ్డువేలం వేశారు. అనంతరం గ్రామపెద్ద చెరువులో వినాయకుడిని నిమజ్జనం చేశారు. లక్ష్మారెడ్డి, గడ్డంపల్లి హన్మంతు, రవికుమార్‌యాదవ్, అశోక్‌గౌడ్, మామిళ్ల ఆంజనేయులు పాల్గొన్నారు.



పేట సత్యసాయి కాలనీలో గణనాథుడిని దర్శించుకుంటున్న మహిళలు

కృష్ణా: మండలంలోని ఐనాపూర్‌లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను శనివారం ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జనం చేశారు. అంతకుముందు మండపంలో ప్రత్యేక పూజలుచేసి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అర్చకుడు మంజునాథ్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మండల కేంద్రంలోని శ్రీ సాయిరాం కాలనీలో గణపతి నిమజ్జనం మధ్యాహ్నం చేశారు. వినాయకుడికి డప్పుచప్పుళ్ల మధ్య భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు లడ్డువేలం వేశారు. అనంతరం గ్రామపెద్ద చెరువులో వినాయకుడిని నిమజ్జనం చేశారు.

మరికల్: మండల కేంద్రంలోని కళాశాల్లో ఏర్పాటుచేసిన వినాయకుడికి విద్యార్థులు ఐదురోజుల పాటు ప్రత్యేక పూజలు చేసి శనివారం రిక్షాపై ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. భజనలతో వెళ్లి పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మక్తల్‌లో నృత్యం చేస్తున్న యువకులు



కృష్ణాలో ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



మాగనూర్‌లో పెద్ద చెరువులో గణపతి నిమజ్జనం చేస్తున్న యువకులు

రాజీ మార్గమే రాజమార్గం

మక్తల్: ప్రతిఒక్కరూ రాజీతోనే సమస్యలు పరిష్కరించుకోవచ్చని సివిల్ కోర్టు జడ్జి మహ్మద్ ఉమర్ అన్నారు. శనివారం మండలంలోని గొల్లపల్లిలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వివాదాలకు తావివ్వకుండా ప్రతిఒక్కరూ కలసిమెలసి ఉండాలన్నారు. చట్టం అందరికీ సమానంగా ఉంటుందని, ఉన్నవారికి లేని వారి ఒకే విధంగా న్యాయం ఉంటుందన్నారు. చట్టాలను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని కోరారు. అలాగే గురుకుల మైనార్టీ పాఠశాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం జడ్జిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్దలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు బాల్‌రాంరెడ్డి, న్యాయవాదులు దత్తాత్రేయ, సూర్యప్రకాశ్, ప్రిన్సిపల్ శ్వేతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి మహ్మద్ ఉమర్

పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

మాగనూర్: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఎంపీడీవో శశికళ అన్నారు. శనివారం స్వచ్ఛత హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని అన్ని పంచాయతీ కార్మికులతో కలిపి స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు పలువురు ఎంపీడీవోను అభినందించారు. ఇక్కడ అన్నిరకాల ప్రభుత్వ కార్యాలయాలు ఉండటంతో నిత్యం ప్రజలు పదుల సంఖ్యలో వస్తుంటారని, ఇక్కడే ఉన్న చెట్లకింద కూర్చుందమంటే దోమల బెడద ఉండేదన్నారు. ఎంపీడీవో ప్రత్యేక చొరవతో పరిసరాలు శుభ్రంగా మారాయన్నారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాగనూర్‌లో కార్యాలయ ప్రాంగణంలో శుభ్రం చేయిస్తున్న ఎంపీడీవో శశికళ

అర్హులకు దళితబంధు ఇవ్వాలి

మరికల్: మండల కన్మనూర్‌లో అర్హులకు దళితబంధు అమలు చేయాలని దళితులు శనివారం రోడ్డుపై నిరసన వ్యక్తంచేశారు. గ్రామంలో 350 కుటుంబాలు ఉంటే ప్రభుత్వం కేవలం 20మందికి మాత్రమే దళితబంధు మంజూరు చేయడంతో వారు ఆందోళన వ్యక్తంచేశారు. కనీసం అర్హులను గుర్తించకుండా వీరిని ఎలా ఎంపికచేశారని అధికారులను ప్రశ్నించారు. గ్రామంలో మరింతమంది అర్హులను గుర్తించి దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



దళితబంధుకోసం నిరసన వ్యక్తం చేస్తున్న దళితులు

లక్ష్య సాధన దిశగా కష్టపడి చదవాలి

కోస్గి: విద్యార్థులు లక్ష్యసాధన దిశగా కష్టపడి చదవాలని ప్రవాస భారతీయుడు పాలగారి రవికుమార్ విద్యార్థులకు సూచించారు. శనివారం మండలంలోని ముశ్రీఫా జెడ్పీఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు.. పాఠశాలలోని అన్ని తరగతిగదులకు డ్యూయల్ డెస్క్ బెంచీలను, బాలికలకు మరుగుదొడ్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు. అమెరికా నుంచి తీసుకొచ్చిన చాక్లెట్స్, పెన్నులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పుల్లప్ప, ఉపాధ్యాయులు మల్లేశం, ఉపేందర్, శ్రీదేవి, రాజశేఖర్, సుధారాణి, వినీత తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న రవికుమార్

పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సాయం

నర్వ: మండలంలోని రాయికోడ్ ప్రాథమిక పాఠశాలలో విద్యావలంటీర్ ఏర్పాటుకు మాజీ విండో చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి వితరణ చేశారు. ఈమేరకు గ్రామస్తుల అభ్యర్థన మేరకు పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు వలంటీర్‌ను ఏర్పాటుచేయాలని విన్నవించారు. దీంతో ఏడాదిపాటు వలంటీర్‌ను నియమించుకునేందుకు రూ. 40వేల చెక్కును గ్రామస్తులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంత్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుశీల, ఉపసర్పంచ్ తాయన్నగౌడ్, గ్రామపెద్దలు మల్లేష్, సత్తిరెడ్డి, నారాయణరెడ్డి, జలంధర్‌గౌడ్, జబ్బార్, వెంకటేష్‌యాదవ్, రవికుమార్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందిస్తున్న బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఊట్కూరు: మహిళల దశాబ్దాల కల నెరవేర్చిన ప్రధాని మోదీకి దేశ మహిళలు రుణపడి ఉంటారని మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉప్పు జ్యోతి అన్నారు. శనివారం మండలంలోని మోర్చా ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈమేరకు ఆమె మాట్లాడుతూ.. మహిళలకు చట్టసభలో రిజర్వేషన్లు కల్పించి బిల్లును ఆమోదించిన ప్రధాని మోదీకి ధన్యావాదలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో రాజకీయంగా, సామాజికంగా మహిళలు ఎదుగుతారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివలింగమ్మ, మాజీ ఎంపీటీసీ జయమ్మ, రాములమ్మ, సావిత్రమ్మ, భాగ్యమ్మ, నాయకులు ఆంజనేయులు, అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



బిజ్వార్‌లో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు

పరీక్షలకు సిద్ధం చేయాలి

మాగనూర్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని డీఆర్పీ రాఘవేంద్ర అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో స్టేట్ అచీవ్‌మెంట్ సర్వే సన్నాహక పరీక్షా పత్రం నవంబర్ 3న జరగనుండటంతో ప్రభుత్వం ఆరు మాదిరి పరీక్షా పత్రాలను నిర్వహిస్తుందని తెలిపారు. అందులో భాగంగా మొదటి మాదిరి పరీక్ష శనివారం నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఆరు మాదిరి పరీక్షా పత్రాలతో విద్యార్థులకు జరగబోయే పరీక్షకు సిద్ధమై ఉంటారన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దుబ్బన్న, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, మంగులాల్, రాజేశ్వరి, ఝాన్సీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

